కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :169 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | ఆదివారం 25-10-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

రాహుల్ గాంధీ ఇప్పట్లో ప్రధాని కావడం కష్టమే..



హైదరాబాద్,కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి తమ పార్టీ నేత అని, కానీ బొగ్గు దొంగలు మాత్రం కాంగ్రెస్ లీడర్లని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా చిట్ చాట్ లో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని చూస్తున్నారని, కానీ ఆయన ఇప్పట్లో ల్యాండ్ అవ్వడం కష్టమని ఎద్దేవాచేశారు. రాహుల్.. గాంధీ పేరును చోరీ చేశారని మండిపడ్డారు. రేపో మాపో ప్రియాంక తనయుడు రెహాన్ వాద్రాకు కూడా గాంధీ అని పెడతారని చురకలంటించారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అవ్వడం ఖాయమని రాంచందర్ రావు ధీమా వ్యక్తంచేశారు.

పొన్నం ప్రభాకర్ కు సవాల్..

గుజరాత్, రాజస్తాన్ లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని ఆయన పేర్కొన్నారు. అస్సాంలో ముస్లిం డామినేటెడ్ స్థానంలో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. లోక్ తంత్ర్ బచావో అరాచక్ కో హటావో అనే పేరుతో నవంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో పాదయాత్ర చేపడుతున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ తో పాటు మరో 5 చోట్ల పాదయాత్రలు ఉంటాయని తెలిపారు. ఓట్లు డిలీట్ అయిన 10 మందిని అయినా తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు సవాల్ విసిరానని, కానీ మంత్రి ఇప్పటిదాకా ఎవరినీ తీసుకురాలేదని చురకలంటించారు.

ఓటు చోరీ చేస్తే రాహుల్ , రేవంత్ రెడ్డి ఎందుకు గెలుస్తారు..?

ఎస్ఐఆర్ పై ప్రజలను ఎందుకు కన్ఫ్యూజన్ కు గురిచేస్తున్నారని రాంచందర్ రావు ప్రశ్నించారు. బెంగాల్ లో చొరబాటుదార్ల ఓట్లు తీసేశామని, అది తప్పా? అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో హిందువులను ఊచకోత కోస్తున్న అంశంపై ఎవరు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తాము బంగ్లాదేశ్ లో మాదిరిగా అరాచకం చేయకుండా తిరిగి వారి దేశాలకు వారిని పంపిస్తున్నామని రాంచందర్ రావు వెల్లడించారు. నిజంగా ఓటు చోరీ చేస్తే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎందుకు గెలుస్తారని ప్రశ్నించారు. ఎల్ నినో ఎఫెక్ట్ వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పెషల్ ఫ్లైట్ లో ఢిల్లీ కి వెళ్లడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లతో కేంద్రం ఆదుకోవాలని చెబుతున్నారే తప్పితే.. జరిగిన నష్టంపై రిపోర్ట్ తయారు చేసి ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదుకోమని గగ్గోలు పెడితే ఎలా అని రాంచందర్ రావు ఫైరయ్యారు.

కాంగ్రెస్ అసలు ప్లానింగ్ లేదు..

ఎల్ నినో వంటి పరిస్థితుల్లో రైతులపై బీఆర్ఎస్ కపట ప్రేమ ప్రదర్శిస్తోందని, అసలు ఆ పార్టీ నేతలకు ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఫైరయ్యారు. రాంగ్ ప్లానింగ్ తో ప్రాజెక్ట్ లు కట్టారని, ఇప్పుడున్న కాంగ్రెస్ అసలు ప్లానింగ్ లేకుండా ముందుకెళ్తోందని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ చేసిన స్కామ్స్ చాలా ఉన్నాయని, వాటి గురించి మాట్లాడితే ఎంతో సమయం పడుతుందన్నారు. ఢిల్లీలో దేశానికి వ్యతిరేకంగా స్లోగన్స్ ఇస్తూ.. తిరంగా ర్యాలీ చేస్తామంటే పర్మిషన్ ఎందుకు ఇస్తామని రాంచందర్ రావు ప్రశ్నించారు. జార్జ్ సోరస్ ఫండ్ తో తిరంగా ర్యాలీకి కొందరు యత్నించారన్నారు. ఇదిలా ఉండగా సీఎం రేవంత్ రెడ్డి పెట్టే సమావేశాలు కేవలం ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మాత్రమేనని, ఎల్ నినోపై కాదని, ఒకవేళ ఎల్ నినోపై సమావేశం పెట్టినా.. అందులో ఆ అంశం తప్పా ఎన్నికల అంశంపైనే చర్చిస్తారని రాంచందర్ రావు విమర్శించారు.

ఎల్ నినోపై అఖిలపక్ష సమావేశం పెట్టాలి..

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించాలని, తాము కూడా తమ సలహాలు, సూచనలు అందిస్తామన్నారు. ఏపీ మున్సిపల్ ఎన్నికలపై స్పందించిన రాంచందర్ రావు.. ఎన్నికలు ఎక్కడైనా సరే ప్రజాస్వామ్య బద్ధంగా జరగాలని కోరారు. ఎన్నికల్లో హింస మంచి పద్ధతి కాదన్నారు. ఇకపోతే.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేనకు మద్దతివ్వాలా? వద్దా? అనేది హైకమాండ్ చూసుకుంటుందని తెలిపారు. జనసేన ఒక పొలిటికల్ పార్టీ అని, వారి పొలిటికల్ స్ట్రాటజీ వారికి ఉంటుందని వెల్లడించారు.

నీళ్లన్నీ వృధాగా పోతున్నయ్.. మేం కళ్లారా చూసినం



హైదరాబాద్, కన్నెపల్లి పంప్ హౌసును బీఆర్ఎస్ నాయకుల బృందం పరిశీలించింది. ఇప్పటికైనా కన్నెపల్లి మోటర్లు ఆన్ చేసి గ్రేటర్ హైదరాబాద్ తాగునీటి సమస్య, రైతుల సాగునీటి సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మీడియాతో మాట్లాడుతూ.. ఈ ముఖ్యమంత్రిని ఈ ప్రభుత్వాన్ని ఒకే ఒక్కటి హెచ్చరిస్తున్నా.. ఈ నీటి సమస్య జఠిలంగా మారి మీరు పరిష్కరించకపోతే హైదరాబాద్ నగర ప్రజలందరూ వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి దగ్గరే ఖాళీ కుండలు, ఖాళీ బిందెలతో ఇదే శాసనసభ్యులం ప్రజలందరితో కలిసి రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర కూర్చుంటామని హెచ్చరిస్తున్నానన్నారు.చేతకాని దద్దమ్మ ఈ రోజు దద్దమ్మ రాజకీయాలు చేస్తున్నాడు. చీఫ్ పాలిటిక్స్ చేస్తున్నాడు.. ఇంకా కూడా కేసీఆర్ మీద దుమ్మెత్తి పోస్తున్నాడు. మీ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు అవుతోంది.. ఇంకా కూడా కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపైనా దుమ్మెత్తిపోయడమే తప్ప ఒక సమస్యకు పరిష్కారం చూపించే అడుగులేవి నీవి అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రశ్నించారు. పని చేసేటోడే లేడు.. ఇక్కడికెవరూ వచ్చేటోడే లేడు.. వచ్చి ఇసుకు ఎత్తుకొని పోయి అమ్ముకునేటోళ్లే తప్ప.. చిన్న రిపేర్ చేసేందుకు కిలో సిమెంట్ కూడా పెట్టింది లేదని అక్కడున్నవాళ్లు చెప్తున్నరు.స్థానికులను అడిగితే చిన్న సిమెంట్ కూడా పెట్టింది లేదు సార్.. నీళ్లన్నీ వృధా పోతున్నయ్. మీ కండ్ల ముందే పోతున్నయ్ చూడండి.. సార్ అంటే మేం దగ్గరుండి కళ్లారా చూసినం. కాబట్టి ఈ రోజుకూ కూడా అక్కడ రిపేర్ చేసేందుకు చర్యలు లేవు. ఈ భారతదేశంలో ఇలాంటి చవట, దద్దమ్మ ముఖ్యమంత్రి ఎవరూ లేకుండొచ్చు.. అలాంటి ముఖ్యమంత్రిఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నడు.. ప్రజలకు నరకయాతన చూపిస్తున్నడు.. ప్రజలను ఇబ్బంది పెడుతున్నడని మండిపడ్డారు.హైదరాబాద్‌లో మళ్లీ నీళ్ల ట్యాంకర్ల మాఫియా మొదలైంది. నీళ్లు లేవని, రైతులు పంటలు వేయవద్దంటూ రేవంత్ చేతగాని దద్దమ్మలా మాట్లాడుతున్నాడన్నారు. ఎల్‌నినో విపత్తుపై ఏడాది నుంచే నిపుణులు హెచ్చరించినా..మా బీఆర్ఎస్ పార్టీ ఎంతగా పోరాటం చేసినా.. కన్నెపల్లి పంపులు ఆన్ చేయకుండా, నీళ్లను తోడకుండా నిర్లక్ష్యం చేసి..ఇప్పుడేమో నీళు లేవంటూ రేవంత్ తప్పించుకుంటున్నాడని ఫైర్ అయ్యారు.

ఇరిగేషన్ రంగాన్ని కేసీఆర్ అండ్ కంపెనీ సర్వనాశనం చేశారు.. మంత్రి ఉత్తమ్ ఫైర్



హైదరాబాద్,తెలంగాణ ఇరిగేషన్ రంగాన్ని కేసీఆర్ అండ్ కంపెనీ సర్వనాశనం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నాణ్యతాలోపాల వల్లనే కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోయాయని చెప్పారు. తామే కట్టాము.. తామే కూల్చాము అని చెప్పడానికే బీఆర్ఎస్ నాయకులు కన్నెపల్లి పర్యటన చేపట్టారని అన్నారు. కమిషన్ల కక్కుర్తితోనే కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని ఆరోపించారు. తెలంగాణ రైతాంగం ఇబ్బందులకు కారణమైనవారే ఇప్పుడు ఉల్టా చోర్ కొత్వాల్ కో అన్నట్లు మరొకరిపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. కేవలం కక్షపూరితంగా, కమిషన్ల కక్కుర్తితోనే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌ను మార్చి మేడిగడ్డలో చేపట్టారని ఆరోపించారు.రూ.38 వేల కోట్లతో 16.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఆ ప్రాజెక్ట్‌ను రూ.1.5 లక్షల కోట్లకు పెంచేశారని విమర్శించారు. ఎల్‌నినో వల్ల అక్టోబర్ నెలలో ఒక్క చుక్క వర్షం పడలేదని చెప్పారు. తెలంగాణలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ పరిస్థితి అలానే ఉందన్నారు. ఎల్ నినో ప్రభావం, కరువు పరిస్థితుల్లో ప్రజలు బాధపడానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. గత పదేళ్లలో తీసుకువచ్చిన అప్పులు సరిగ్గా ఖర్చు చేసి ఉంటే ఎల్‌నినో ప్రభావం రైతులపై తక్కువగా ఉండేదని చెప్పారు.

ఆ పరీక్షను వాయిదా వేయాలి.. సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ



హైదరాబాద్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఈరోజు (శనివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయొద్దని సూచించారు. నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షను వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. SSC JE, టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షలు ఒకే తేదీలో ఉండటంతో వేలాది మంది తెలంగాణ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో నూజ జీజు పరీక్ష రాసే అభ్యర్థులు వెంటనే తెలంగాణకు తిరిగివచ్చి ఏఈఈ పరీక్ష రాయడం ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు.

ఆ రెండు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలి

ఏళ్ల తరబడి కష్టపడి సిద్ధమైన రెండు పోటీ పరీక్షల్లో నిరుద్యోగ యువత ఒకదాన్ని వదులుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. పరీక్షల తేదీలు మార్చాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా టీజీపీఎస్సీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పరీక్షల తేదీలను పున: పరిశీలించాలని అక్టోబర్ 14వ తేదీనే టీజీపీఎస్సీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారని ప్రస్తావించారు. నిరుద్యోగ యువత రెండు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరారు.

నిరుద్యోగ యువత భవిష్యత్తును బలి చేయొద్దు..

ఒడిశా, బిహార్ వంటి రాష్ట్రాల్లో పరీక్షల తేదీలు మార్చినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదు? అని హరీశ్‌రావు నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్.. భేషజాలకు పోయి నిరుద్యోగ యువత భవిష్యత్తును బలి చేయొద్దని హితవు పలికారు. తక్షణమే జోక్యం చేసుకొని నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ (సివిల్) పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎలాంటి గందరగోళం జరగకుండా ప్రభుత్వం, టీజీపీఎస్సీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హరీశ్‌రావు సూచించారు.

ముంబైకి సీఎం రేవంత్ టీమ్: డేట్ ఫిక్స్



హైదరాబాద్, రాష్ట్రంలో సాగునీటి పారుదల రంగానికి కొత్త ఊపిరి పోసేందుకు తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల బృందం వచ్చే సోమవారం(26-10-2026) ముంబై వెళ్లనుంది. మహారాష్ట్ర ప్రభుత్వంతో అంతర్రాష్ట్ర సాగునీటి వివాదాలు, బ్యారేజీల నిర్మాణంపై ఈ పర్యటనలో కీలక చర్చలు జరగనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 2 లక్షల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించడమే ప్రధాన అజెండాగా ముంబై పర్యటన సాగనుంది.

సాంకేతిక వివరాలు, ముంపు అంచనా..

152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే మహారాష్ట్ర సరిహద్దుల్లో కలిగే ముంపు ప్రభావం, లభ్యమయ్యే నీటి పరిమాణంపై ఇప్పటికే సాంకేతిక నివేదికలను సిద్ధం చేశారు. ఒకవేళ బ్యారేజీ ఎత్తును 150 మీటర్లుగా నిర్ణయిస్తే, అక్కడి నుంచి ఎల్లంపల్లి రిజర్వాయర్ వరకు ఎంత పరిమాణంలో నీటిని తరలించవచ్చనే సాంకేతిక వివరాలు, లెక్కలపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారుల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి అవగాహనకు వచ్చారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో జరగనున్న ఈ కీలక భేటీ సఫలమైతే.. ఉత్తర తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఉత్సాహం లభించడంతో పాటు వేలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి రానుంది.

నా చిన్నతనంలో అన్యాయాలను చూడలేకే నక్సలైట్ అయ్యా: మంత్రి సీతక్క



ప్రజలతోనే ఉండాలనేది నా సిద్ధాంతం...

హైదరాబాద్, అక్టోబరు 24: మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. స్త్రీల రాజకీయ ఎదుగుదలలో ఎన్నో సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఆయా సమస్యలకు భయపడకుండా వాటిని అధిగమించి వనితలు ఉన్నత స్థానాల్లోకి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రైవేట్ హోటల్‌లో.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు.. మహిళా రాజకీయ నాయకత్వం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ గురుదీప్ సింగ్ సత్వాల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కోటా నీలిమ, పెద్దఎత్తున మహిళ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు.

నేను ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నా..

'నా చిన్నతనంలో నేను ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాను. ఆకలి బాధలు చూశాను.. అయినప్పటికీ అన్ని కష్టాలను ఎదుర్కొని.. నేడు ఈ స్థాయికి చేరుకున్నాను. ములుగు ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పెద్దల అండదండలతో పంచాయతీరాజ్ శాఖకు మంత్రి కాగలిగాను. నాకు ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేదు. అపర వనరులు ఉన్న ప్రాంతం ములుగు. అలాంటి ప్రాంతంలో ఒక పేద కుటుంబంలో నేను జన్మించాను. చిన్నతనంలో అన్యాయాలను చూడలేకే నక్సలైట్ అయ్యాను. నేనెప్పుడూ నక్సలైట్ అవుతానని అనుకోలేదు.. కానీ నక్సలైట్ అయ్యాను. ఆ తర్వాత లాయర్, ఎమ్మెల్యే, మంత్రి అవుతానని ఎన్నడూ ఊహించలేదని.. కానీ కష్టాన్ని నమ్ముకొని పనిచేశాను. నేడు మంత్రిగా మీ ముందు ఉన్నాను' అని మంత్రి సీతక్క తెలిపారు.

ప్రజలతోనే ఉండాలనేది నా సిద్ధాంతం...

'నేను మంత్రిగా ఉన్నప్పటికీ ఎప్పుడు నా మూలాలు మరిచిపోలేదు. ప్రజాజీవితమంటే జనంతోనే ఉండాలి. ఇప్పటికీ ప్రతివారం రెండు రోజులు.. నేను ములుగు ప్రజల మధ్యనే ఉంటాను. జనం ఎన్నుకున్నారని.. వారితోనే ఉండాలనేది నా సిద్ధాంతం. ఎమ్మెల్యే, మంత్రి కాగానే ప్రజలతో దూరంగా ఉండాలని.. అప్పుడే గౌరవం ఉంటుందని కొందరు భావిస్తారని.. కానీ నేను ఆ భావనకు పూర్తి విరుద్ధం. మేము ప్రజలకు జవాబుదారులమని.. బాసులం కాదని.. మనం సేవకులం. నాయకులకు ప్రజలే బలం. అయితే మహిళలు ఉన్నతస్థాయికి ఎదిగినా వివక్షతను ఎదుర్కొంటున్నారు. పురుష మంత్రులకు ఇచ్చినంత గౌరవం.. మహిళా మంత్రులకు ఇవ్వరు. అయినప్పటికీ మనం వెనకడుగు వేయాల్సిన అవసరం లేదు. డెడికేషన్, డిటర్మినేషన్‌తో పనిచేస్తూ పోవాలి. నా జీవితం కష్టాల కలపోత, పోరాటాలమయం. నా కష్టాలను. పోరాటాలను ఎప్పటికీ మర్చిపోను' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

పట్టభద్రులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

హైదరాబాద్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు కోసం హైదరాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 23 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ చాలా తప్పు. గత ఎన్నికల్లో ఓటు వేసిన తర్వాత మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం ఎందుకని చాలా మంది అడుగుతున్నారు..? లేనిపోని ఇబ్బందులు పెట్టి సమస్యలు తీసుకురావడం దురదృష్టకరమన్నారు.రేపట్నుంచి ఓటర్ల నమోదు ఉధృతంగా తీసుకోవాలని నిర్ణయించామన్నారు. పట్టభద్రులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి. రేపు, ఎల్లుండి నియోజకవర్గాల వారీగా విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సోమవారం సీఈఓను కలిసి ఉన్న ఇబ్బందులను వివరిస్తాం. సీఎం, ప్రభుత్వం సరిగ్గా ఉంటే ఇంత తక్కువగా ఎందుకు ఓటర్ల నమోదు ఎందుకు జరుగుతుంది..? చేతగాని ప్రభుత్వం, పని



సంపాదకీయం

ఆదివారం 25-10-2026

మళ్లీ చెలరేగుతున్న మాఫియా

ముంబైలో బాలీవుడ్ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న వరుస కాల్పుల ఘటనలు సినీ పరిశ్రమలో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. నటుడు టైగర్ ష్రాఫ్‌పై జరిగిన దాడి ఈ భయాలను మరింత పెంచింది. గతంలో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ నివాసం, ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి ఇల్లు, రాజకీయ నాయకుడు బాబా సిద్ధిఖీపై జరిగిన దాడులను పరిశీలిస్తే.. కొన్ని ఘటనల్లో సల్మాన్ ఖాన్‌తో ఉన్న సంబంధాలను కారణంగా చూపుతూ బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో ముంబైలో సినీ ప్రముఖుల భద్రత మరోసారి చర్చనీయాంశమైంది. ముంబైలోని జూహు ప్రాంతంలో ఆదివారం సాయంత్రం నటుడు టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిగినట్లు వచ్చిన వార్తలు కలకలం రేపాయి. ఈ ఘటనలో టైగర్ ష్రాఫ్‌కు ఎలాంటి గాయాలు కాలేదని, ఆయన డ్రైవర్ గాయపడినట్లు పోలీసులు తెలిపినట్లు కథనాలు వెల్లడించాయి. ఘటన అనంతరం బయటకు వచ్చిన ఓ ఆడియో రికార్డింగ్‌లో అనిల్ పండిట్ అనే వ్యక్తి తనను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవాడిగా చెప్పుకున్నట్లు సమాచారం. సల్మాన్ ఖాన్‌తో కలిసి పనిచేసేవారిని, తమకు అనుకూలంగా వ్యవహరించనివారిని లక్ష్యంగా చేసుకుంటామంటూ ఆ ఆడియోలో హెచ్చరికలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడి వెనుక హర్మన్ సంధు కూడా ఉన్నట్లు అనిల్ పండిట్ పేరును ప్రస్తావించినట్లు సమాచారం. 2024 అక్టోబర్ 12న మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ బాంద్రాలోని తన కుమారుడి కార్యాలయం సమీపంలో కాల్పులకు గురయ్యారు. ముగ్గురు దుండగులు ఆయనపై కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడిన సిద్ధిఖీని లీలావతి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించారు. బాబా సిద్ధిఖీకి బాలీవుడ్ ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. ముఖ్యంగా సల్మాన్ ఖాన్‌తో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ హత్యకు తామే బాధ్యులమంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొన్న శుభమ్ లోంకర్ పేరుతో సోషల్ మీడియాలో పోస్టు వెలువడింది. సల్మాన్ ఖాన్‌కు మద్దతుగా నిలిచేవారికి హెచ్చరికలు జారీ చేస్తూ అందులో వ్యాఖ్యలు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టైగర్ ష్రాఫ్ ఘటనకు, బాబా సిద్ధిఖీ హత్యకు మధ్య కొన్ని పోలికలు కనిపిస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే, రెండు ఘటనల వెనుక ఒకే విధమైన ఉద్దేశం ఉందా? వాటి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉందా? అనే విషయాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది. 2024 ఏప్రిల్ 14న ముంబైలోని బాంద్రాలో ఉన్న సల్మాన్ ఖాన్ నివాసం గెలాక్సీ అపార్ట్‌మెంట్స్ వెలుపల బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో విక్కీ గుప్తా, సాగర్ పాల్ అనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆయుధాల సరఫరాకు సంబంధించి అనుజ్ థాపన్‌ను కూడా అరెస్టు చేశారు. అయితే 2024 మే 1న పోలీసు కస్టడీలో ఉండగా అతడు మరణించాడు. ఈ ఘటనపై కూడా పలు అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమయ్యాయి. సల్మాన్ ఖాన్‌పై దాడికి సంబంధించి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తులు బాధ్యత వహించినట్లు ప్రకటించారని వార్తలు వెలువడ్డాయి. సల్మాన్ ఖాన్‌పై గతంలో కూడా బెదిరింపు లేఖలు, ఈ-మెయిళ్లు వచ్చినట్లు పోలీసు రికార్డుల్లో ప్రస్తావించబడింది. పన్వేల్‌లోని ఆయన ఫామ్‌హౌస్ పరిసరాల్లోనూ అనుమానాస్పద కదలికలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తులు సల్మాన్ ఖాన్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి కృష్ణజింకల వేట కేసును ప్రస్తావిస్తున్నారు.. కృష్ణజింకలను పవిత్రంగా భావించే బిష్ణోయ్ సమాజ విశ్వాసాలను ఈ వివాదానికి కారణంగా చూపుతున్నారు. బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్‌కు సన్నిహితంగా ఉన్నారని భావించే ఇతర ప్రముఖులపై కూడా దాడులు జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. 2026 ఫిబ్రవరిలో జూహులోని ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి నివాసం వద్ద కాల్పులు జరిగాయి. ఈ ఘటనకు సంబంధించి శుభమ్ లోంకర్ పేరుతో వచ్చిన ఆరోపణలు, హర్మన్ సంధు పేరు ప్రస్తావన మరోసారి చర్చకు దారితీశాయి. ఇదే సమయంలో కెనడాలోని సర్రేలో హాస్యనటుడు కపిల్ శర్మకు చెందిన కేఫ్‌పై 2025 జూలై నుంచి పలుమార్లు కాల్పులు జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి. సల్మాన్ ఖాన్‌ను తన నెట్‌ఫ్లిక్స్ కార్యక్రమానికి ఆహ్వానించడమే ఈ దాడులకు కారణమని గ్యాంగ్‌తో సంబంధం ఉన్న వ్యక్తి పేర్కొన్నట్లు నివేదికలు వెల్లడించాయి. టైగర్ ష్రాఫ్ ఘటనకు సంబంధించి ఆడియోలో పేర్లు వినిపించిన వ్యక్తులు అమెరికాలో ఉన్నట్లు పోలీసు వర్గాలను ఉటంకిస్తూ వార్తలు పేర్కొన్నాయి. మరోవైపు, బాబా సిద్ధిఖీ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొన్న అన్మోల్ బిష్ణోయ్‌ను 2025 నవంబర్‌లో అమెరికా నుంచి భారత్‌కు తీసుకొచ్చి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అరెస్టు చేసినట్లు నివేదికలు తెలిపాయి. అతడు పలు కేసులను ఎదుర్కొంటున్నాడు. ఈ పరిణామాలు నేర ముఠాల కార్యకలాపాలు, వాటి అంతర్జాతీయ సంబంధాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. ఒకవైపు ప్రముఖ నటులు, దర్శకులు, నిర్మాతలకు బెదిరింపులు రావడం.. మరోవైపు వారి నివాసాలు, వ్యాపార సంస్థల వద్ద కాల్పుల ఘటనలు చోటుచేసుకోవడం ముంబై పోలీసులకు సవాలుగా మారింది. తాజా ఘటనల నేపథ్యంలో సినీ ప్రముఖుల నివాసాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. టైగర్ ష్రాఫ్ ఘటనతో బాలీవుడ్‌లో భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్‌తో సంబంధాలను ప్రస్తావిస్తూ బెదిరింపులు చేస్తున్నారనే ఆరోపణలు నిజమా? ఈ దాడుల వెనుక ఒకే నెట్‌వర్క్ ఉందా? అనే ప్రశ్నలకు పోలీసుల దర్యాప్తే సమాధానం చెప్పాల్సి ఉంది.

సైబర్ కలకలం! .. ప్రపంచం కలవరం

టోక్యో / బీజింగ్, డిజిటల్ ప్రపంచాన్ని సైబర్ ముప్పు వణికిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది వెబ్‌సైట్లకు ఆధారంగా నిలిచే ఫ్రాన్సూ ప్రోగ్రామింగ్ భాషలో బయటపడిన కీలక భద్రతా లోపాలు ప్రభుత్వాలు, కార్పొరేట్ సంస్థలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నాయి. ఈ లోపాలను సరిచేసేందుకు సాఫ్ట్‌వేర్ డెవలపర్లు అత్యవసర అప్‌డేట్లు విడుదల చేయగా.. మరోవైపు వాటిని ఆసరాగా చేసుకుని దాడులకు దిగేందుకు హ్యాకర్లు ప్రయత్నిస్తున్నట్లు సైబర్ భద్రతా సంస్థలు హెచ్చరిస్తున్నాయి. లోపాల వివరాలు బహిర్గతమైన కొద్దిసేపటికే హ్యాకింగ్ యత్నాలు వేల నుంచి లక్షలకు, ఆపై మిలియన్ల స్థాయికి చేరినట్లు క్లౌడ్ సేవల సంస్థ క్లౌడ్‌ఫ్లేర్ వెల్లడించింది. ఈ పరిణామంతో పలు దేశాల్లో బ్యాంకింగ్, విమానయాన, రైల్వే, పన్నుల శాఖ, ప్రభుత్వ సేవలకు సంబంధించిన వెబ్‌సైట్లను ముందు జాగ్రత్తగా తాత్కాలికంగా నిలిపివేశారు. టోక్యో నుంచి హెల్సింకి వరకు వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఈ పరిణామాలు.. ఆధునిక డిజిటల్ వ్యవస్థలు ఒకే తరహా సాఫ్ట్‌వేర్‌పై ఎంతగా ఆధారపడుతున్నాయో స్పష్టం చేస్తున్నాయి. ఒకసారి భద్రతా లోపాలు బయటపడితే వాటిని సరిచేసి, వ్యవస్థలను తిరిగి అందుబాటులోకి తీసుకురావడం ఎంతటి సంక్లిష్టమైన ప్రక్రియో ఈ ఘటన మరోసారి చాటిచెబుతోంది.

ఏళ్ల తరబడి వ్యవస్థల్లోనే లోపాలు!

వెబ్‌సైట్ల నిర్మాణంలో విస్తృతంగా ఉపయోగించే ఫ్రాన్సూ ప్రోగ్రామింగ్ భాషలోని కొన్ని కీలక భద్రతా లోపాలు ఏళ్ల తరబడి గుర్తించబడకుండా ఉండిపోయాయి. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో నిర్వహించిన పరిశీలనల్లో ఈ లోపాలు వెలుగులోకి వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో ఫ్రాన్సూ డెవలపర్లు బుధవారం అత్యవసర భద్రతా పరిష్కారాలను విడుదల చేసి.. వినియోగదారులు వెంటనే తాజా వెర్షన్లకు అప్‌డేట్ కావాలని సూచించారు. లోపాల వివరాలు బహిరంగమైన సమయానికి పరిష్కారాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. బెల్జియంకు చెందిన సైబర్ భద్రతా సంస్థ ఐకిడో సెక్యూరిటీ సహా వ్యవస్థాపకురాలు మడెలీన్ లారెన్స్ ఈ పరిణామంపై స్పందిస్తూ.. లోపాల వివరాలు ముందుగానే బయటకు రావడంతో దాడుల యత్నాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఏఐని ఉపయోగించి ఆ లోపాలను దుర్వినియోగం చేయగల దాడిదారుల కంటే ముందే సంస్థలు తమ వ్యవస్థలను అప్‌డేట్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

గంటల్లోనే మిలియన్ల హ్యాకింగ్ యత్నాలు

భద్రతా లోపాల వివరాలు బహిరంగమైన తర్వాత సైబర్ దాడుల యత్నాలు అనూహ్యంగా పెరిగినట్లు క్లౌడ్‌ఫ్లేర్ వెల్లడించింది. సంస్థ సీఈఓ మాథ్యూ ప్రిన్స్ బుధవారం రాత్రి ఎక్స్‌లో చేసిన పోస్టు ప్రకారం.. లోపాల గురించి అధికారికంగా ప్రకటించడానికి ముందు పది గంటల వ్యవధిలోనే తమ నెట్‌వర్క్‌లో వాటిని దుర్వినియోగం చేసేందుకు వేలాది ప్రయత్నాలు నమోదయ్యాయి. ప్రకటన వెలువడిన తర్వాత కేవలం 45 నిమిషాల్లోనే ఆ సంఖ్య పదివేల స్థాయికి చేరిందని, రెండు గంటల్లో లక్షల ప్రయత్నాలు నమోదయ్యాయని ఆయన తెలిపారు. ఆ తర్వాత అవి మిలియన్ల స్థాయికి పెరిగాయని వివరించారు. అయితే.. ఈ గణాంకాలు దాడులకు సంబంధించిన ప్రయత్నాలను సూచిస్తాయి తప్ప, అన్ని ప్రయత్నాలు విజయవంతమయ్యాయని లేదా అన్ని వ్యవస్థలు హ్యాక్ అయ్యాయని అర్థం కాదు. మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల కూడా ఈ ఘటన తీవ్రతను ప్రస్తావించారు. జర్మనీలోని కొలోన్‌లో గురువారం జరిగిన సంస్థ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఐటీ, భద్రతా విభాగాల సిబ్బందికి ఇది సుదీర్ఘమైన పగలు, రాత్రిగా మారిందని వ్యాఖ్యానించారు. సురక్షితంగా నిర్వహించగలిగేలా డిజిటల్ వ్యవస్థలను నిర్మించడం ఎంత ముఖ్యమో ఈ పరిణామం గుర్తుచేస్తోందని పేర్కొన్నారు.

జపాన్‌లో బ్యాంకులు, విమానయాన సేవలకు విరామం

భద్రతా లోపాల నేపథ్యంలో జపాన్‌లో పలు ప్రముఖ సంస్థలు అత్యవసర చర్యలకు దిగాయి. నోమురా బ్రోకరేజ్ సంస్థ, మిత్సుబిషి యూఎఫ్‌జే ఫైనాన్షియల్ గ్రూప్, ఏఎన్ఏ విమానయాన సంస్థ, ఈస్ట్ జపాన్ రైల్వే సంస్థ తమ కొన్ని ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు గురువారం వెల్లడించాయి. టోకియో మెరైన్ హోల్డింగ్స్ తన గ్రూప్ సంస్థకు చెందిన వెబ్‌సైట్‌ను నిలిపివేసింది. జపాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ, వాతావరణ సంస్థ కొన్ని ఆన్‌లైన్ సేవలను పరిమితం చేయగా.. జాతీయ పన్నుల సంస్థ తన ఆన్‌లైన్ సేవను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే జపాన్‌లో నమోదైన సైబర్ ఘటనల సంఖ్య గత ఏడాది మొత్తం నమోదైన ఘటనలను మించిపోయిందని



ట్రెండ్ఏఐ గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ఫ్రాన్సూ లోపాలు అక్కడి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో సైబర్ భద్రతపై ఆందోళనలను మరింత పెంచాయి.

యూరప్‌లోనూ ముందస్తు జాగ్రత్తలు

ఫ్రాన్స్‌కు చెందిన టెలికాం సంస్థ ఆరెంజ్ కూడా తన పలు అనుబంధ సంస్థల్లో ఫ్రాన్సూ ఆధారిత వెబ్‌సైట్లు, అప్లికేషన్లకు యాక్సెస్‌ను ముందస్తు జాగ్రత్తగా తాత్కాలికంగా నిలిపివేసింది. ఫిన్లాండ్‌లో ప్రభుత్వ ఐటీ సేవలను అందించే వాల్టోరి సంస్థ రాత్రంతా భద్రతా అప్‌డేట్లను అమలు చేసినట్లు తెలిపింది. అంతకుముందు నిలిపివేసిన ప్రభుత్వ పబ్లిక్ వెబ్ సేవలను దశలవారీగా పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించింది.

సేవలను తిరిగి ప్రారంభించడం అంత తేలికైన వ్యవహారం కాదని వాల్టోరి డైరెక్టర్ జనరల్ హన్ను నౌమానెన్ పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు అమలు చేయడంతో పాటు వ్యవస్థలను జాగ్రత్తగా పరీక్షించాల్సి ఉంటుందని, అందువల్ల సేవల పునరుద్ధరణకు కొన్ని రోజులు లేదా వారాలు కూడా పట్టవచ్చని వివరించారు. తమ సేవలను ముందు జాగ్రత్తగా నిలిపివేశామని, ఫ్రాన్సూ లోపాలను దుర్వినియోగం చేసిన దాడి వల్లగానీ, సైబర్ చొరబాటు వల్లగానీ ఈ అంతరాయాలు ఏర్పడలేదని వాల్టోరి స్పష్టం చేసింది. ఈ లోపాలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న క్రియాశీల దాడుల గురించి తమకు సమాచారం లేదని తెలిపింది.

చైనా, దక్షిణ కొరియాలో అప్రమత్తత

ఆసియాలోనూ ప్రభుత్వాలు సైబర్ భద్రతా చర్యలను వేగవంతం చేశాయి. చైనా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంస్థలు, వినియోగదారులు తమ వ్యవస్థలను తక్షణమే పరిశీలించి, ఫ్రాన్సూ తాజా భద్రతా వెర్షన్లకు అప్‌డేట్ కావాలని సూచించింది. అవసరమైన చోట ఖాతాలు, పాస్‌వర్డ్‌లు, భద్రతా కీలు మార్చుకోవాలని, పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సిఫారసు చేసింది. చైనాలోని ప్రముఖ క్లౌడ్ సేవల సంస్థ టెన్సెంట్ క్లౌడ్ కూడా వినియోగదారులు తాజా PHP వెర్షన్లను ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరింది. అయితే.. అన్ని వెబ్‌సైట్లను విస్తృతంగా నిలిపివేయాలని మాత్రం సూచించలేదు. దక్షిణ కొరియా ప్రైవేటు రంగానికి సంబంధించిన సైబర్ భద్రతా హెచ్చరిక స్థాయిని పెంచింది. హ్యాకింగ్ దాడుల ముప్పు పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనతో అత్యవసర ప్రతిస్పందన చర్యలను ప్రారంభించింది.

అప్‌డేట్ ఒక్కటే కాదు.. పరీక్షలూ కీలకమే!

PHP లోపాల ఉదంతం డిజిటల్ భద్రతపై కీలక ప్రశ్నలను ముందుకు తెచ్చింది. ఏఐ సాయంతో సాఫ్ట్‌వేర్‌లో దాగి ఉన్న లోపాలను గుర్తించడం ఒకవైపు సానుకూల పరిణామమే అయినప్పటికీ.. అదే సాంకేతికతను దాడిదారులు దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉందని ఈ ఘటన హెచ్చరిస్తోంది. సంస్థలు తాజా భద్రతా అప్‌డేట్లను అమలు చేయడంతో పాటు.. తమ వెబ్‌సైట్లు, అప్లికేషన్లు, సర్వర్లను పరీక్షించుకోవడం, అనధికారిక యాక్సెస్ ప్రయత్నాలను పర్యవేక్షించడం, పాస్‌వర్డ్‌లు, భద్రతా కీలను అవసరమైనప్పుడు మార్చడం వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అత్యవసరంగా సేవలను నిలిపివేయాల్సి వచ్చినా.. వాటిని తిరిగి ప్రారంభించే ముందు వ్యవస్థలు సురక్షితంగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవడం అత్యంత కీలకం. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, కంపెనీలు ఒకేసారి భద్రతా చర్యలకు దిగాల్సి రావడం.. డిజిటల్ మౌలిక సదుపాయాల పరస్పర అనుసంధానం ఎంత విస్తృతంగా ఉందో వెల్లడిస్తోంది. సైబర్ ముప్పులు పెరుగుతున్న తరుణంలో సాఫ్ట్‌వేర్ భద్రత, నిరంతర పర్యవేక్షణ, వేగవంతమైన స్పందన ఇకపై ఐచ్ఛికాలు కావు.. అత్యవసర అవసరాలుగా మారుతున్నాయి.

అమెరికన్ మార్కెట్లోకి తెలంగాణ రైస్...



హైదరాబాద్, తెలంగాణలోని రైతులు పండించిన బియ్యం త్వరలో అమెరికా మార్కెట్‌లోకి అడుగుపెట్టనుంది. హనుమకొండ జిల్లా ముల్కనూర్ గ్రామానికి చెందిన రైతులు తమ బ్రాండెడ్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామీణ రైతుల సమష్టి కృషికి ప్రతీకగా నిలిచిన ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ ఈ దిశగా కీలక అడుగు వేసింది. అమెరికాకు చెందిన హార్వెస్ట్‌లింక్ సహకార సంస్థతో కలిసి అక్కడి మార్కెట్‌లో తెలంగాణ సోనా, జై శ్రీరామ్ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళిక రూపొందించింది. తొలి విడతలో 25 టన్నుల బియ్యాన్ని పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అవసరమైన నియంత్రణ సంస్థల అనుమతులు లభిస్తే నెల రోజుల్లో తొలి సరుకు అమెరికాకు చేరే అవకాశం ఉంది. ముల్కనూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయానికి అవసరమైన అనేక సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటం ఈ సహకార సంఘం ప్రత్యేకత. విత్తనాలు, ఎరువుల నుంచి వ్యవసాయ పరికరాలు, పంట రుణాలు, దిగుబడుల నిల్వ, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సదుపాయాలను ఈ సంఘం కల్పిస్తోంది. 1956లో కేవలం 373 మంది సభ్యులతో, రూ. 2300 వాటా మూలధనంతో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 7500 మందికి పైగా సభ్యులతో అభివృద్ధి చెందింది. రైతులే సభ్యులుగా, యాజమాన్య భాగస్వాములుగా వ్యవహరిస్తుండటంతో సంస్థ కార్యకలాపాల్లో వారికి ప్రత్యక్ష భాగస్వామ్యం లభిస్తోంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఈ సంఘంలో నిరర్థక ఆస్తులు దాదాపు జీరో స్థాయిలో ఉండగా.. ఉద్యోగుల్లో సుమారు 90 శాతం మంది రైతు కుటుంబాలకు చెందినవారే కావటం విశేషం. గ్రామానికి చెందిన 45 ఏళ్ల రైతు బొల్లంపల్లి కుమారస్వామి కుటుంబం మూడు తరాలుగా ఈ సహకార సంఘంతో అనుబంధం కలిగి ఉంది. మూడు ఎకరాల భూమి ఉన్న ఆయన సంఘం పాలకవర్గంలోనూ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. రైతులు దళారులపై ఆధారపడకుండా.. వ్యవసాయ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలోనే పరిష్కారాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. సంఘానికి సొంత గోదాములు ఉండటంతో పంట నాణ్యతను కాపాడుకోవడంతోపాటు, నిల్వ సదుపాయాలను వినియోగించుకునే అవకాశం ఉందని వివరించారు. పంట సాగుకు ముందే రైతులకు విత్తనాలు అందించడం, పంట చేతికొచ్చిన తర్వాత దిగుబడులను కొనుగోలు చేయడం ఈ సంఘం ప్రధాన సేవల్లో భాగం. కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ. 200 నుంచి రూ. 400 వరకు బోనస్ కూడా అందిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. పంట నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించడం, నిల్వ సదుపాయాలు కల్పించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్‌కు అందించేందుకు సహకరిస్తోంది. పంట రుణాలను సుమారు 7 శాతం వడ్డీతో, మధ్య, దీర్ఘకాలిక రుణాలను 10 శాతం వడ్డీతో అందిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. రుణాల మంజూరులో ఒకరోజులోనే ప్రక్రియ పూర్తయ్యే సదుపాయం ఉందని కుమారస్వామి తెలిపారు. వ్యవసాయ రుణాలతోపాటు పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇతర అవసరాలకూ ఆర్థిక సహకారం అందుతోందని చెప్పారు రైతుల సమష్టి భద్రతకు సహకార వ్యవస్థ మంచి మార్గమని పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలు కొంత ఆర్థిక సాయం అందించినప్పటికీ దీర్ఘకాలిక భరోసా కల్పించడంలో రైతు సహకార సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశీయ మార్కెట్లో తెలంగాణ సోనా, జై శ్రీరామ్ వంటి బ్రాండ్లతో బియ్యం విక్రయిస్తున్న ముల్కనూర్ సంఘం ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌పై దృష్టి సారించిందని చెప్పారు. అమెరికాలోని భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజల నుంచి డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. విదేశీ మార్కెట్లలో దేశీయ ధరల కంటే 10 నుంచి 15 శాతం అధిక ధర లభించే అవకాశం ఉందని సంఘం భావిస్తోంది. ఎగుమతులు విజయవంతమైతే ముల్కనూర్ రైతులకు కొత్త మార్కెట్లు అందుబాటులోకి రావడంతోపాటు, సహకార వ్యవసాయ సంఘానికి అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశం ఉంది

సీఎస్ కు ఆరు నెలల పొడిగింపు

విజయవాడ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను పరిశీలించిన కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్, ట్రైనింగ్ ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. సీఎస్ సాయిప్రసాద్ పదవీకాలాన్ని 2026 డిసెంబర్ 1 నుంచి 2027 మే 31 వరకు ఆరు నెలల పాటు పొడిగిస్తూ ఆమోదం తెలిపింది. అఖిల భారత సర్వీసుల నిబంధనలు 1958లోని రూల్ 16(1)కి సడలింపు ఇస్తూ, ఏఐఎస్ రూల్స్ 1960లోని రూల్ 3 ప్రకారం ఈ పొడిగింపును ఖరారు చేసినట్లు ఆనీఖు అండర్ సెక్రటరీ రాజేష్ కుమార్ యాదవ్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ పొడిగింపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ 2026 సెప్టెంబర్ 29న రా కేంద్రానికి అధికారికంగా ప్రతిపాదన పంపింది. రాష్ట్రంలో పరిపాలనా స్థిరత్వం, కీలక అభివృద్ధి సంక్షేమ ప్రాజెక్టులు, విధానాల అమలును సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు సీఎస్ అనుభవం ఎంతో అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు కేంద్రం జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల ప్రతులను ప్రధాన మంత్రి కార్యాలయం , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి , ఏపీ భవన్ ప్రత్యేక ప్రతినిధితో పాటు డీవోపీటీ అంతర్గత విభాగాలకు సమాచారం నిమిత్తం పంపించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ఏపీ ఉన్నతాధికార యంత్రాంగంలో మరో ఆరు నెలల పాటు సీఎస్ జి. సాయిప్రసాద్ మార్గదర్శకత్వంలోనే పాలనా ప్రక్రియ కొనసాగనుంది.

కోటియాలో కొత్త పంచాయితీ

శ్రీకాకుళం,ఆంధ్రప్రదేశ్ – ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల్లోని కోటియా సరిహద్దు పంచాయతీ సరికొత్త రాజకీయ, సామాజిక ఆందోళనలకు వేదికగా మారింది. కోటియా పరిధిలోని గ్రామాల్లో ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు సమాయత్తమవుతున్నట్లు చేసిన ప్రకటనతో సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఒడిశాకు చెందిన పలు రాజకీయ పార్టీలు, స్థానిక గిరిజన సంఘాలు ఏపీ ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఆంధ్రా గో బ్యాక్ నినాదాలతో హోరెత్తిస్తున్నాయి. ఈ పరిణామంపై ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ మనుగడకు ఏపీలోని చంద్రబాబు నాయకత్వంలోని అధికార టీడీపీ మద్దతు కీలకంగా మారడం వల్లే, ఒడిశాలోని ప్రస్తుత బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్ర సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతూ మౌనం వహిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. అసలు ఈ సరిహద్దు పోరుకు మూలాలు స్వాతంత్ర్యానికి పూర్వమే బలంగా పడ్డాయి. 1936లో దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఒడిశా ఏర్పాటైనప్పుడు.. పూర్వపు జైపూర్ జమీందారీ, కొరాపుట్ పరిధిలోని పొట్టంగి తాలూకా కింద ఉన్న కోటియా ప్రాంతం తమదేనని ఒడిశా ప్రతిపాదిస్తోంది. అయితే, 1953లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడివడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన సమయం నుంచి.. 28 గ్రామాలున్న ఈ కోటియా పంచాయతీలోని 21 గ్రామాలు తమ పరిధిలోని విజయనగరం ప్రస్తుత పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు తాలూకా కిందకే వస్తాయని ఆంధ్రప్రదేశ్ బలంగా వాదిస్తోంది. ఈ వివాదం దశాబ్దాలుగా తేలకపోవడంతో 1968లోనే ఇరు రాష్ట్రాలు సుప్రీంకోర్టు గడప తొక్కాల్సి వచ్చింది. క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలిస్తే.. కోటియా గ్రామాలపై ఆంధ్రప్రదేశ్ మొదటి నుంచీ పక్కా అధికారిక , ల్యాండ్ రికార్డుల ఆధారాలతో వాదిస్తూ వస్తోంది. ఈ గ్రామాల్లో నివసించే మెజారిటీ ప్రజలు తెలుగు భాషతో పాటు స్థానిక గిరిజన మాండలికాలు మాట్లాడటం ఏపీకి సానుకూలాంశంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఏపీ అధికారికంగా వారికి రేషన్ కార్డులు, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు ఇస్తూ, విద్యుత్, రహదారుల నిర్మాణంతో పాటు సంక్షేమ పథకాలను చేరవేస్తోంది. సాలూరు అసెంబ్లీ, అరకు లోక్‌సభ స్థానాల పరిధిలోనే ఓటింగ్ నిర్వహి

దేశంలోనే తొలి ‘ఎలక్ట్రిక్ ఫిషింగ్ బోట్’

కాకినాడ,ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంత నగరమైన కాకినాడ వేదికగా భారతీయ మత్స్య రంగంలో ఒక నూతన విప్లవానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ‘సురాస్ వెంచర్స్ లిమిటెడ్’ సంస్థ రూపొందించిన దేశంలోనే తొలి ఎలక్ట్రిక్ చేపల వేట పడవ ప్రయోగాత్మక ప్రారంభోత్సవానికి కాకినాడ సిద్ధమైంది. స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ వినూత్న ప్రాజెక్టు, మత్స్యకారులకు డీజిల్ ఖర్చుల భారాన్ని తగ్గించడమే కాకుండా సముద్రంలో కాలుష్యాన్ని నియంత్రించి హరిత సాంకేతికతను మత్స్య రంగానికి పరిచయం చేసే లక్ష్యంతో ముందుకు వచ్చింది.మాజీ మత్స్యశాఖ అదనపు డైరెక్టర్, కంపెనీ టెక్నికల్ డైరెక్టర్ వి.వి. రావు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఎలక్ట్రిక్ పడవ శక్తివంతమైన బ్యాటరీతో నిరంతరాయంగా ఆరు గంటల పాటు సముద్రంలో ప్రయాణించగలదు. రోజువారీ వేటకు వెళ్లే స్థానిక మత్స్యకారులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రయోగాత్మక ప్రయత్నం విజయవంతమైతే, రాబోయే 24 నెలల్లో భారతదేశ వ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా తన కార్యకలాపాలను విస్తరించాలని సురాస్ వెంచర్స్ లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, కాకినాడను మెరైన్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, సర్వీసింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలని కంపెనీ భావిస్తోంది.ఎలక్ట్రిక్ బోట్ల వినియోగం వల్ల ఇంధన ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని భావిస్తున్నప్పటికీ, వీటి ప్రాక్టికల్ వినియోగం బ్యాటరీ ఛార్జింగ్ వేగం, సముద్ర వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. తీరప్రాంతాల్లో చార్జింగ్ పాయింట్లు, షోర్-సైడ్ పవర్ సిస్టమ్స్, సాంకేతిక నిర్వహణ సదుపాయాలు ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు విజయానికి అత్యంత కీలకం. ఈ మొదటి ఎలక్ట్రిక్ బోట్ ప్రయోగం విజయవంతమైతే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

అందుబాటులోకి వందే భారత్ ట్రైన్స్..

అనంతపురం,దేశీయ రైల్వే రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సిరీస్‌లో స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తుండటంతో ప్రయాణికుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది జనవరిలో ప్రధాని మోదీ హౌరా-గువహతి మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలునుప్రారంభించగా, ఇప్పుడు ఏపీ ప్రజలకు కూడా ఈ లగ్జరీ ప్రయాణ సదుపాయం అందుబాటులోకి రానుంది. దసరా పండుగ సందర్భంగా ముంబై, బెంగళూరు నగరాల మధ్య నడిచే ఈ ప్రతిష్టాత్మక రైలు ఏపీ మీదుగా రాకపోకలు సాగించనుండటంతో రాయలసీమ ప్రాంత వాసులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.బెంగళూరు నుంచి ముంబై మధ్య 1,118 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేసే ఈ రైలు ప్రయాణ సమయాన్ని 20 గంటల నుంచి 16 గంటలకు తగ్గించనుంది. ఏపీలోని ధర్మవరం, అనంతపురం, గుంతకల్ రైల్వే స్టేషన్లలో ఈ రైలుకు స్టాపేజ్ కల్పించారు. దీనివల్ల ఐటీ ఉద్యోగులు, వ్యాపారులు బెంగళూరు, ముంబై నగరాలకు వేగంగా చేరుకోవడానికి వీలు కలుగుతుంది. ప్రతిపాదిత వేళల ప్రకారం బెంగళూరులో రాత్రి 7.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.55 గంటలకు ముంబై చేరుకుంటుంది.మ్యాప్‌లు చూడండివిమానం తరహాలోనే అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు ఈ వందే భారత్ స్లీపర్ రైలు సొంతం. ఇందులో సెన్సార్ ఆటోమేటిక్ డోర్లు, సీసీటీవీ కెమెరాలు, అత్యవసర టాక్ బ్యాక్ సిస్టమ్స్, పవర్ సప్లై కోసం యూఎస్‌బీ ఛార్జింగ్ పాయింట్లు, అధునాతన ‘కవచ్’ రక్షణ వ్యవస్థ అందుబాటులో ఉన్నాయి. ఈ మార్గంలో టికెట్ ధర సుమారు రూ. 3,000 వరకు ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తుండగా, పూర్తి వివరాలను రైల్వే శాఖ త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.

మూడేండ్లయినా ముచ్చట లేదు..

హనుమకొండ, : వరంగల్ రెండో రాజధాని అని మంత్రులు పదేపదే చెబుతున్న ప్రకటనలకు, అభివృ ద్ధిలో ప్రభుత్వ తీరుకు పొంతన కుదరడం లేదు. రవాణాలో కీలకమైన హనుమకొండ బస్ స్టేషన్ కొత్త భవనం నిర్మాణంలో కాంగ్రెస్ సర్కారు నిర్ణ క్ష్యంగా వ్యవహరిస్తున్నది. ప్రతి రోజూ 3 లక్షల మంది రాకపోకలు సాగించే ఈ బస్టాండ్ కొత్త భవన నిర్మాణాన్ని పట్టించుకోవడంలేదు. అధికారంలోకి వచ్చి మూడేండ్లు పూర్తవుతున్నా ఒక్క ఇటుకైనా పెట్టలేదు. దీని నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.83 కోట్లు మంజూరు చేసింది. 2023 అక్టో బర్లో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు మొదలు కాలేదు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మూడేండ్లు పూర్తవుతున్నా దాని ముచ్చటే మరిచింది. పట్టించుకోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు: ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పట్టించుకోకపో వడంతో హనుమకొండ బస్టేషన్ కొత్త భవన నిర్మాణ పనులు మొదలు కావడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన పనులను పూర్తి చేసే విషయంలోనూ కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తు న్నది. అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు లేదు. పాత పనులను పూర్తి చేసేందుకు మంజూరైన నిధులను విడుదల చేయడం లేదు. లక్షల మంది ప్రయాణికులతో కిక్కిరిసిపోయే హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుతం దయనీయంగా ఉన్నది. ఎలాంటి వసతులు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మహిళా ప్రయాణికులు అవస్థలు చెప్పలేని విధంగా ఉన్నా యి. టాయిలెట్స్ వసతి లేదు. తాగునీరు అసలే ఉండడంలేదు. పండుగ సమయాల్లో రోజువారీ కంటే రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులు వస్తుం టారు. బస్సుల కోసం నిల్చునేందుకు వారికి స్థలం సరిపోవడం లేదు. శిథి లావస్థలో ఉన్న ప్రస్తుత భవనానికి మరమ్మతులు చేసినా ఉపయోగం ఉండ దని, కొత్తది నిర్మిస్తేనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అధికారులు చెబుతున్నారు. వాటి నిర్మాణ పనులు అస్సలు మొదలు కావడంలేదు. రద్దీ ఫుల్.. వసతులు నిల్: హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుత భవనం 1974లో ప్రారంభ మైంది. 16 ఎకరాల విస్తీర్ణం ఉన్నా భవనం చిన్నగా ఉండడంతో రద్దీకి అనుగుణంగా వసతులు లేవు. 1990లో మరో కొత్త భవనాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ప్రయాణికులు వేల రెట్లు, వందల బస్సులు పెరి గాయి. పార్కింగ్ సౌకర్యం లేదు. ప్రస్తుత భవనం పెచ్చు లూడి శిథిలావస్థలో ఉన్నది. ఇక్కడి నుంచి ప్రతి రోజూ 1500 బస్సులు వేల సర్వీసులతో 3 లక్షల మంది ప్రయా ణిస్తుంటారు. పండుగ సీజన్లు? సోమవారం, శనివా రాల్లో 350 బస్సులు నడుస్తున్నాయి. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నది. వరంగల్-హైదరా బాద్ రూట్లో బస్సులు సరిపోకపోవడంతో వందల ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులు వెళ్తుంటారు. రద్దీ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతు లతో బస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.85 కోట్లు మంజూరు చేసింది. స్మార్ట్ సిటీలో భాగంగా హనుమకొండ బస్టాండు కొత్త భవనం నిర్మించేలా ఆర్టీసీ ప్రతి పాదనలు సిద్ధం చేసింది. ఆ తర్వాత దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింది. కొత్త భవన నిర్మాణ పనులను పట్టించుకోవడం లేదు. వసతుల లేమితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

జగన్ వేసిన ట్రాప్ లో చంద్రబాబు చిక్కుకున్నారా



పులివెందుల,స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే టీడీపీ, వైసీపీలు రెండూ ఒకే బాట పయనిస్తున్నాయి. అరాచకాలలో ఒకరిని మించి మరొకరు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో వైఎస్ జగన్ పాలనపై విమర్శలు చేసే చంద్రబాబు నేడు జరుగుతున్న పరిస్థితులను అవతలి వారిపైకి నెట్టడం సమర్థనీయం కాదు. ఎన్నికలంటే శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదు. ఇప్పుడు జరుగుతున్న, జరిగిన పరిణామాలకు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా చేష్టలుడిగి చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఇంత ఉదాసీన వైఖరి కారణంగా ఆంధ్రప్రదేశ్ లో ఇక ఏ ప్రభుత్వం వచ్చినా ఇవే పరిస్థితులు తలెత్తక మానవన్న కామెంట్స్ రాజకీయ విశ్లేషకులు కూడా చేస్తున్నారు.రాజకీయాలు చూడండి. అయితే ఇప్పుడు ఏపీలో మాత్రం అధికార పార్టీది, విపక్ష పార్టీది ఒకే దారి అన్నట్లు వ్యవహరిస్తున్నాయి. ఇప్పుడు వైసీపీ బాధిత పార్టీగా కనిపించవచ్చు. కానీ అదే తమ పాలనలో జగన్ ప్రభుత్వం అవలంబించిన చర్యలేవిటి? అని చంద్రబాబు ప్రశ్న కూడా అందరూ ఆలోచించాల్సిన విషయమే. అలాగే ఇదే విమర్శ రేపు చంద్రబాబు కూడా ఎదుర్కొనే పరిస్థితులు రావచ్చు. నాడు కుప్పం నియోజకవర్గంలో జగన్ చేసిన పని, నేడు పులివెందులలో టీడీపీ చేసింది. ఇందులో తప్పు వెతుక్కోవడానికి ఇద్దరిలోనూ వెతికినా కనిపించవు. కానీ జనం మాత్రం వీటిని గమనిస్తూనే ఉంటారన్న విషయాన్ని మాత్రం వైసీపీ, టీడీపీలు మర్చి పోకూడదు. ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగించాలంటే రెండు పార్టీల అధినేతలు ఎవరికి వారే ఆత్మవిమర్శలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ, వైసీపీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికారంలో ఉన్న కూటమి పార్టీకి అత్యధిక స్థానాల్లో గెలుపు సాధించుకోవాలని సహజంగానే భావిస్తుంది. అదే సమయంలో వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత బలోపేతం అయితే రానున్న సాధారణ ఎన్నికలకు పుంజుకుంటామని భావన కారణంగానే ఈ రకమైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నది కాదనలేని వాస్తవం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. అందులో తప్పులేదు. కానీ హింసా రాజకీయాలకు స్వస్తి పలకాలి. అనుభవమున్నచంద్రబాబు కు ఇది ఎంత మాత్రం అభిలషణీయం కాదు. ఒకరకంగా జగన్ వేసిన ట్రాప్ లో చంద్రబాబు చిక్కుకున్నారా? అన్న అనుమానం కూడా చాలా మంది సీనియర్ నేతల్లో వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ నామినేషన్ల సందర్భంగానే చూశాం. ఇక జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో ఇంకెంత రగడ చూడాలో.. .దేవుడా ఏపీకి నీవే దిక్కు అని అనుకోవడం తప్ప చేసేదేమీ లేదు

వ్యూహాలు ప్రతివ్యూహాలతో

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాచికలు పారినట్లు కనపడుతుందివైఎస్ మోహన్ రెడ్డి వ్యూహాలు ప్రతివ్యూహాలతో సర్వసన్నద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇచ్చేందుకు ఆయన వేస్తున్న అడుగులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉంది. దీంతో తాడిపత్రి మున్సిపాలిటీ తప్పించి అన్నింటా వైసీపీ విజయం సాధించింది. అయితే ఇప్పుడు టీడీపీ పాలనపై వ్యతిరేకత తెచ్చేందుకు, తమ పార్టీపై సానుభూతి కురిసేందుకు జగన్ వేసిన వ్యూహం సక్సెస్ అయినట్లే కనపడుతుంది. ప్రతి చోట ఖచ్చితంగా నామినేషన్లు వేయాలని, ఏకగ్రీవం జరిగితే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కూడా ఇవ్వనని జగన్ నాడు చేసిన హెచ్చరికలను వేరే విధంగా చూసిన వారికి ఇప్పుడు అసలు విషయం అర్థమవుతుంది. జగన్ తన ఎత్తుగడలో భాగంగానే నామినేషన్లు వేయించి అభ్యర్థులను బరిలోకి దిగితే శాంతిభద్రతలు అదుపు తప్పి టీడీపీ పాలనపై వ్యతిరేకత ఏర్పడుతుందని అంచనా నిజమవుతుంది. గత రెండు రోజులుగా జరుగుతున్న నామినేషన్ల పర్వం చూస్తేనే ఇది ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది.మ్యాప్‌లు చూడండి ప్రతి సీటులోనూ పోటీకి... గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను పునరావృతం కానివ్వకుండా, ఈసారి ప్రతి స్థానంలోనూ వైసీపీ అభ్యర్థిని పోటీకి నిలపాలని జగన్ పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా అధికార కూటమికి ఏకగ్రీవాలు చేసుకునే అవకాశం ఇవ్వకూడదని, ఒకవేళ ఏదైనా నియోజకవర్గంలో ఏకగ్రీవమైతే దానికి స్థానిక నాయకత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు పూర్తయి ఏ పార్టీ ఎక్కడ పోటీ చేయాలో అధికారికంగా ప్రకటించినప్పటికీ... వైఎస్ జగన్ మాత్రం ఒక అడుగు ముందే వేసి మొదటి విడతగా 27 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను కూడా విడుదల చేశారు. గ్రౌండ్ రిపోర్టుల ఆధారంగా ప్రజాదరణ కలిగిన బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తూ కొత్త ఎత్తుగడలతో ముందుకు వెళ్తున్నారు.ఎన్నికల సమాచారం చూడండి.. ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం లేదా పోలీస్ వ్యవస్థల నుంచి ఎదురయ్యే ఒత్తిళ్లను, అక్రమాలను తట్టుకునేందుకు వీలుగా నియోజకవర్గాల వారీగా ప్రత్యేక లీగల్ సెల్స్, మీడియా సెల్స్‌ను ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా అధికార దుర్వినియోగ ఘటనలు జరిగితే వాటిని రికార్డ్ చేయడానికి ‘డిజిటల్ డైరీ’ విధానాన్ని తీసుకువచ్చారు. ఈ స్థానిక ఎన్నికలను కేవలం ఒక పోటీలా కాకుండా, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత పార్టీని గ్రామ స్థాయి నుండి తిరిగి బలోపేతం చేసుకునే ఒక ప్రక్రియగా జగన్ భావిస్తున్నారు. అందుకోసం రీజనల్ కో-ఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ఆగడాలు చూసి క్యాడర్ లోనూ కసి పెరుగుతుందని, అది తమకు వచ్చే సాధారణ ఎన్నికల్లో అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేశారు. అనుకున్నట్లుగానే క్యాడర్ ఏకతాటిపైకి రావడంతో జగన్ పాచిక పారినట్లయింది. అధికార కూటమి సీట్ల సర్దుబాటు పూర్తి చేసుకుని పటిష్టంగా ఉన్న నేపథ్యంలో, జగన్ ముందస్తు వ్యూహాలు మరియు ఒంటరి పోరాటం క్షేత్రస్థాయిలో ఎంతవరకు ఓటర్లను ఆకర్షిస్తాయనే దానిపైనే ఆయన “పాచిక” సక్సెస్ ఆధారపడి ఉంటుంది. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటే అది తమకు కలసి వస్తుందని అంచనా వేస్తున్నారు జగన్.

నిరసన హక్కు.. నీకేదీ దిక్కు?



న్యూఢిల్లీ,ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ దేశాలకు పదేపదే చాటి చెబుతుంటారు. కానీ నేడు దేశంలో జరుగుతున్న నిరసనలు, ఉద్యమాలను ప్రభుత్వం ఎంతగా అణచివేస్తోందో పరిశీలిస్తే ఆయన మాటలకు, చేతలకు పొంతన ఎక్కడా కనిపించదు. మొలకు రొయ్యల తాడు కట్టుకున్న పిల్లి శాంతి మంత్రం జపించిందన్న సామెత గుర్తుకు రాకమానదు. ఎన్నో ఉద్యమాలు సాగిస్తేనే కానీ మన దేశానికి బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం సిద్ధించలేదు. స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ చేపట్టిన దండియాత్ర ప్రపంచం లోని ఇతర పౌరహక్కుల ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైంది. స్వాతం త్ర్యం కోసం శాసనోల్లంఘన ఉద్యమం వివిధ దశల్లో అనేకసార్లు కొనసాగింది.

ఆసియాసంస్కృతి

ఈ ఉద్యమం ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఊహాశక్తిని ఎంతగానో ఆకర్షించింది. 1952లో దక్షిణాఫ్రికాలో జరిగిన శాసన ధిక్కార ఉద్యమంలో నల్లజాతీయులు వర్ణవివక్షకు సంబంధించిన చట్టాలను ఉల్లంఘించారు. 1960లో అమెరికాలో నల్లజాతీయులు చేపట్టిన పౌరహక్కుల ఉద్యమం లో భాగంగా శాసనోల్లంఘన చేపట్టి విజయం సాధించారు. ఆదర్శనీయమైన మన దేశ అహింసాయుత ఉ ద్యమ వారసత్వానికి ఇప్పుడు మోడీ ప్రభుత్వం పాతర వేస్తోంది. ఇప్పుడు దేశంలో చిన్నచిన్న నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తులను రోజుల తరబడి జైళ్లలో నిర్బంధించడం పరిపాటి అవుతున్నప్పుడు ప్రజాస్వామ్యానికి అర్థమేమైనా ఉ ందా? చట్టాల్లోని నిబంధనలను దుర్వినియోగం చేస్తూ ఇష్టారాజ్యంగా నిరసనకారులపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం ప్రజాస్వామ్య సంప్రదాయమా? భారత్ లోని నిరసనలు ఐక్యరాజ్యసమితి దృష్టికి వెళ్లినా భారత ప్రతినిధి దానిని ఖండించారే తప్ప వాస్తవాలను అంగీకరించలేదు. దేశ రాజధాని లోని నిరసన ప్రదర్శనలకు కేటాయించిన ప్రదేశాల జాబితా నుంచి జంతర్ మంతర్‌ను ప్రభుత్వం తొలగించడం నిజమే. అయితే కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు అశుతోష్ రంకా, సౌరవ్ దాస్‌లు జంతర్ మంతర్ లోకి ప్రవేశించి, నిరసనలో భాగంగా జాతీయ జెండాను ప్రదర్శించినందుకు వారిని ఎనిమిది రోజులపాటు కటకటాల వెనక్కి పంపడం దేశ ప్రజాస్వామ్య ప్రతిష్టను దిగజార్చడమే. అమెరికాలో పౌర అవిధేయత ఉద్యమానికి నాయకత్వం వహించిన మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ “న్యాయం కోసం పోరాడే సమయంలో ఎదురయ్యే కష్టాలు, బాధలు వృథా కావు. అవి సమాజంలో మార్పుకు మార్గం చూపిస్తాయి” అని అందించిన సందేశం ఇప్పటి కాక్రోచ్ జనతా పార్టీ నేతలకు ఊపిరిపోస్తుంది.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు, స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కీలకమైనవి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన పేరుతో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ సాగించిన అవకతవకలపై కాక్రోచ్ జనతా పార్టీ ఢిల్లీలో చేపట్టిన నిరసనలు మోడీ ప్రభుత్వానికి భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. అక్టోబర్ 1011 తేదీల్లో సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, ఇతర ఉ ద్యమకారులు, ప్రతిపక్ష నాయకులు, భారీ ఎత్తున నిరసనలు చేపట్టగా వారిని అరెస్టు చేశారు. జంతర్ మంతర్‌కు వారు వెళ్లకుండా రోడ్లపై బారికేడ్లు, రైళ్ల రవాణాపై ఆంక్షలు, మొబైల్ ఇంటర్నెట్ సర్వీసులు నిలుపుదల చేశారు. అక్టోబర్ 17న అభిజీత్ దీప్కేను కోర్టు విడుదల చేసింది. శాంతిభద్రతలను కాపాడడం పోలీసుల విద్యుక్త ధర్మమే అయినప్పటికీ, నిరసనకారుల అరెస్టులు లేదా నిర్బంధం అవసరమా, చట్టబద్ధమా, తగిన కారణాలు ఉన్నాయా అనే అంశాలను కూడా పోలీసులు పరిశీలించాలి.చట్టపరమైన ఆధారం లేకుండా వ్యక్తులను నిర్బంధిస్తే వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినట్టే. రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 జీవితాన్ని, వ్యక్తిగత స్వేచ్ఛను రక్షిస్తుంది. ఆర్టికల్ 22 అరెస్టు, నిర్బంధానికి సంబంధించిన కొన్ని రక్షణలను కల్పిస్తుంది. మరి మోడీ ప్రభుత్వం నిరసనకారులకు ఎంతవరకు రక్షణ కల్పిస్తుందో తెలిసిందే. అక్టోబర్ నిరసనల సందర్భంగా పాత్రికేయుల నిర్బంధం, పరికరాల స్వాధీనం, రిపోర్టింగ్‌కు ఆటంకాలపై తీవ్ర ఆరోపణలు వచ్చినట్టు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. దీన్ని బట్టి దేశంలో పాత్రికేయులను కూడా కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసుకుంటోంది. నిరసనలే కాదు ప్రభుత్వ పాలనపై వ్యంగ్య ధోరణిలో విమర్శించే కార్టూన్లపై కూడా పగపట్టింది. ఈ ఏడాది సెప్టెంబర్ 28 నుంచి ఒక వారం రోజుల పాటు, ఆ తర్వాత అక్టోబర్ 20న (మంగళవారం) కేంద్ర ప్రభుత్వం తన కార్టూన్లకు సంబంధించిన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను బ్లాక్ చేసిందని ప్రముఖ కార్టూనిస్టు సతీస్ ఆచార్యం వెల్లడించారు.రాజకీయ కార్టూన్లను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, ఆ భయపడడం మానేసేంత వరకు ఈ కార్టూన్ల ప్రదర్శన కొనసాగుతుందని సతీష్ ఆచార్య నిర్భయంగా ప్రకటించారు. ప్రభుత్వానికి అభ్యంతరం కలిగిస్తున్న కంటెంట్‌ను తొలగించాలని ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ తదితర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు మార్చి నుంచి జులై మధ్య కాలంలో దాదాపు 2 లక్షల ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేయడం గమనార్హం. అంటే దాదాపు ప్రతి రోజూ 1275 ఉత్తర్వులు ప్రభుత్వం నుంచి జారీ అవుతున్నాయని తెలుసుకోవచ్చు. ఇన్‌స్టాగ్రామ్‌కు అత్యధికంగా దాదాపు 1 లక్ష బ్లాకింగ్ ఉత్వర్వులు అందగా, ఫేస్‌బుక్‌కు 80,000, యూట్యూబ్‌కు దాదాపు 15,000 ఆదేశాలు వచ్చాయి. ఏదేమైనా కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణి నాటి వలస పాలకుల దురహంకారాన్ని ప్రతిబింబిస్తోంది. సిజెపి నేతల నిరసనలను అడ్డుకోవడానికి అరెస్టులు సాగించడం దేశ ఉద్యమాల వారసత్వానికి విఘాతం కలిగించడమే.

ఏసీబీ వలలో ఇద్దరు పీఎంకేఎస్‌వై అధికారులు

భూపాలపల్లి,బిల్లులపై 25 శాతం కమిషన్ డిమాండ్ చేల?తూ ఇద్దరు పీఎంకేఎస్‌వై అధికారులుఏసీబీకి దొరికిపోయారు. రూ.1.62 కోట్ల పనుల బిల్లుల వ్యవహారంలో కాంట్రాక్టర్ నుంచి రూ.39 లక్షలు లంచం డిమాండ్ చేసారు సతీశ్‌రెడ్డి, రాజు. పలుమార్లు ఆన్‌లైన్‌లో నిందితుల ఖాతాలకు నగదు బదిలీ చేయించుకున్నారు. తాజాగా మరో రూ.1.34 లక్షల బిల్లులోనూ కమిషన్ డిమాండ్ చేసారు. దాంతో బాధిత కాంట్రాక్టర్ విసిగిపోయి ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు కార్యాలయంలో సోదాలు చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. బంధువుల పేరిట ఉన్న సుమారు 40 ఫోన్‌పే ఖాతాల్లోకి నగదు బదిలీ చేసినట్లు గుర్తించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి కాబోతున్న గే పీఎం...

న్యూడిల్లీ,నెదర్లాండ్స్ రాజకీయాల్లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఓ ఆసక్తికరమైన వార్త చర్చనీయాంశంగా మారింది. ఆ దేశ ప్రధాని రాబ్ జెట్టెన్, ఆయన భాగస్వామి, అర్జెంటీనాకు చెందిన హాకీ క్రీడాకారుడు నికోలస్ కీనన్ తల్లిదండ్రులు కాబోతున్నారు. స్వలింగ సంపర్కులైన ఈ జంట సరోగసీ విధానం ద్వారా బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించేందుకు సిద్ధమైంది. 2027లో తమ కుటుంబంలోకి చిన్నారి రానున్నట్లు జెట్టెన్ వెల్లడించినట్లు సమాచారం. దీంతో అసలు సరోగసీ అంటే ఏమిటి? ఇద్దరు పురుషులు ఈ విధానం ద్వారా తండ్రులు ఎలా అవుతారు? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది.సరోగసీ అనేది సంతానం కోసం మరో మహిళ సహాయాన్ని తీసుకునే వైద్యపరమైన విధానం. కొన్ని కారణాల వల్ల స్వయంగా గర్భం దాల్చలేని వ్యక్తులు లేదా దంపతులు ఈ పద్ధతిని ఆశ్రయిస్తారు. ఇందులో గర్భాన్ని మోసే మహిళను ‘సరోగేట్ మదర్’ అంటారు. వైద్యపరమైన ప్రక్రియ ద్వారా ఆమె గర్భం దాల్చి, శిశువుకు జన్మనిస్తుంది. ఆ తర్వాత చట్టపరమైన నిబంధనలు, ముందస్తు ఒప్పందాల ప్రకారం బిడ్డ సంరక్షణ బాధ్యతలను ఉద్దేశిత తల్లిదండ్రులు స్వీకరిస్తారు.సాధారణంగా సరోగసీలో రెండు ప్రధాన విధానాలు ఉంటాయి. మొదటిది సంప్రదాయ సరోగసీ. ఇందులో గర్భాన్ని మోసే మహిళ అండం ఉపయోగించబడుతుంది. రెండోది గెస్టేషనల్ సరోగసీ. ఇందులో ఉద్దేశిత తల్లిదండ్రుల్లో ఒకరి లేదా దాత అండం, వీర్యాన్ని ఉపయోగించి ప్రయోగశాలలో పిండాన్ని తయారు చేస్తారు. అనంతరం ఆ పిండాన్ని సరోగేట్ మహిళ గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. ఈ విధానంలో గర్భాన్ని మోసే మహిళకు బిడ్డతో జన్యుపరమైన సంబంధం ఉండకపోవచ్చు.స్వలింగ సంపర్కులైన ఇద్దరు పురుషులు సంతానం పొందాలనుకున్నప్పుడు గెస్టేషనల్ సరోగసీ ఒక మార్గంగా ఉంటుంది. ఇందుకోసం సాధారణంగా అండదాత సహాయం తీసుకుంటారు. వైద్య నిపుణులు ఒక పురుష భాగస్వామి వీర్యంతో దాత అండాన్ని ఫలదీకరణం చేసి పిండాన్ని తయారు చేయవచ్చు. ఆ పిండాన్ని సరోగేట్ మహిళ గర్భాశయం లోకి ప్రవేశపెడతారు. గర్భధారణ సజావుగా సాగితే ఆమె బిడ్డకు జన్మనిస్తుంది. ఈ ప్రక్రియలో బిడ్డకు జన్యుపరంగా ఒక తండ్రితో సంబంధం ఉండవచ్చు. మరో భాగస్వామి తండ్రిగా చట్టపరమైన గుర్తింపు పొందడం మాత్రం సంబంధిత దేశంలోని చట్టాలు, తల్లిదండ్రుల గుర్తింపు విధానాలు, అవసరమైన న్యాయ ప్రక్రియలపై ఆధారపడి ఉంటుంది. అంటే సరోగసీ ద్వారా బిడ్డను పొందడం వైద్యపరమైన ప్రక్రియ మాత్రమే కాదు.. దానికి సంబంధించిన చట్టపరమైన అంశాలను కూడా ముందుగానే పరిశీలించాల్సి ఉంటుంది.జెట్టెన్, కీనన్‌లకు 2024లో నిశ

హైదరాబాద్ లో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్



హైదరాబాద్, హైదరాబాద్‌లో తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి మరో కీలక చర్యకు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నగరంలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలోనే నిర్మాణ పనులు, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత వంటి అవసరాలకు శుద్ధి చేసిన మురుగునీటిని తిరిగి వినియోగించేలా 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎస్‌డబ్ల్యూఎస్‌ఎస్‌బీ) యోచిస్తోంది. ఇందులో భాగంగా కోకాపేటలో ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసే అవకాశాలను జలమండలి పరిశీలిస్తోంది. ఈ ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే తాగడానికి ఉపయోగించే నీటిని ఇతర పనులకు వినియోగించాల్సిన అవసరం తగ్గనుంది.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను పరిశీలించి.. పరీక్షలు నిర్వహించే విధానం, పాటిస్తున్న ప్రమాణాలు, ఫలితాలను నమోదు చేసే ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని ఇతర అవసరాలకు సరఫరా చేయాలంటే దాని నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని.. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించాలని అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జలమండలి అధికారులతో పాటు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీఎస్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నీటి నాణ్యతకు సంబంధించిన పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సూచించారు. ఈ వివరాలను హైదరాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నేరుగా పర్యవేక్షించేలా వ్యవస్థను రూపొందించాలని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి పరీక్షల వివరాలు పారదర్శకంగా ఉండటంతో పాటు అవసరమైనప్పుడు సులభంగా అందుబాటులో ఉండేలా రికార్డులను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనివల్ల నీటి నాణ్యతపై పర్యవేక్షణ మెరుగుపడటంతో పాటు సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే విధానంపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటి నింపే పరిమితులను నిర్ణయించాలని అశోక్‌రెడ్డి ఆదేశించారు. ఒక్కో ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారు.. దాని సామర్థ్యం ఎంత.. వంటి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ట్యాంకర్లలో నిర్దేశిత పరిమితికి మించి నీరు నింపకుండా నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదనంగా మిగిలే నీటిని వృథా చేయకుండా సంబంధిత చెరువుకు మళ్లించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.శుద్ధి చేసిన నీటిని తాగునీటికి ప్రత్యామ్నాయంగా కాకుండా.. తాగడానికి అవసరం లేని పనులకు వినియోగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జలమండలి అధికారులు చెబుతున్నారు. ఈ నీటిని నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత, దుమ్ము నియంత్రణ, పార్కులు, తోటల నిర్వహణ వంటి అవసరాలకు ఉపయోగించేలా నగరప్రజలను ప్రోత్సహించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ పనుల్లో తాగునీరు వినియోగించే సందర్భాలు తగ్గితే నగరంలోని తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు.అయితే.. ఈ శుద్ధి చేసిన నీటిని ఏయే అవసరాలకు ఎంత పరిమాణంలో సరఫరా చేయాలన్నది నాణ్యత ప్రమాణాలు, భద్రతా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించాల్సి ఉంటుంది. ఫిల్లింగ్ స్టేషన్లలో నీటి నాణ్యత, సరఫరా పరిమాణం, భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని జలమండలి స్పష్టం చేసింది. కోకాపేటలో గ్రీన్ వాటర్ కేంద్రం ఏర్పాటుపై సాంకేతిక పరిశీలన కొనసాగుతుండగా.. దాని ఏర్పాటు, అమలు తేదీ, సరఫరా సామర్థ్యంపై అధికారికంగా మరిన్ని వివరాలు వెల్లడించాల్సి ఉంది.

కాలం కలిసి వస్తే 2028లో నేనే సీఎం.. ఓపెన్ అయిపోయిన మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్,తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో పీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేస్తానని ప్రకటించిన ఆయన.. భవిష్యత్తులో తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని, అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. దీంతో మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యల వెనుక రాజకీయ వ్యూహం ఏమిటనే అంశంపై చర్చ మొదలైంది. ఒకవైపు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన పూర్తి మద్దతు ప్రకటిస్తూనే.. మరోవైపు తన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టమైన సంకేతాలు ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధం.. నియోజకవర్గంపై మాత్రం క్లారిటీ లేదు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న మహేశ్ కుమార్ గౌడ్.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తన రాజకీయ ప్రస్థానంపై కీలక ప్రకటన చేశారు. తాను నిజామాబాద్ జిల్లా నుంచి కచ్చితంగా పోటీ చేస్తానని వెల్లడించారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన అనంతరం తనకు అనుకూలమైన నియోజకవర్గాన్ని నిర్ణయించుకుంటానని పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చకు కారణమవుతున్నాయి. ఎందుకంటే పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్లు ఆశించే నాయకులు తమంతట తాముగా అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకోవద్దని గతంలో మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. టికెట్ల కేటాయింపు అనేది పార్టీ అంతర్గత ప్రక్రియ ప్రకారమే జరుగుతుందని స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు ఆయనే స్వయంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.

టికెట్ల కేటాయింపునకు పార్టీ విధానమే కీలకం

కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపు విషయంలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ మరోసారి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే టికెట్ ఆశించే నాయకులు ముందుగా సంబంధిత జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిని కలవాలని సూచించారు. అభ్యర్థి విషయంలో డీసీసీ అధ్యక్షుడి అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పార్టీ వ్యవహారాల కమిటీ (పీఏసీ)లో అభ్యర్థిత్వంపై చర్చ జరుగుతుందని వివరించారు.ఇటీవల పరకాల ఎమ్మెల్యే కొండా సురేఖకు సంబంధించిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కూడా పీసీసీ అధ్యక్షుడు ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. నాయకులు ముందుగానే తమ అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకోవడం సరైన పద్ధతి కాదని, పార్టీ నిర్ణయమే అంతిమమని చెప్పిన ఆయన.. ఇప్పుడు తన విషయంలో మాత్రం పోటీపై స్పష్టత ఇచ్చారు. నియోజకవర్గం ఎంపికను మాత్రమే భవిష్యత్తు పరిణామాలకు అనుగుణంగా నిర్ణయించుకుంటానని చెప్పడం గమనార్హం.

తెలంగాణకు బీసీ సీఎం.. కాంగ్రెస్‌తోనే సాధ్యమంటూ వ్యాఖ్యలు

మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యల్లో మరో కీలక అంశం బీసీ ముఖ్యమంత్రి ప్రస్తావన. తెలంగాణలో భవిష్యత్తులో బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన అభిప్రాయపడ్డారు. అలాంటి అవకాశం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో బీసీ నాయకత్వంపై మరోసారి చర్చ మొదలైంది.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశంసించారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీ ముఖ్యమంత్రి డిమాండ్‌కు ఆస్కారం లేదని చెబుతూనే.. భవిష్యత్తులో బీసీ నేతకు అత్యున్నత పదవి దక్కుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు తక్షణ నాయకత్వ మార్పు గురించి కాదని, భవిష్యత్తులో కాంగ్రెస్‌లో బీసీ నాయకత్వానికి అవకాశాలపై చేసిన ప్రకటనగా చూడాల్సి ఉంటుంది.

కేబినెట్‌లో బీసీలకు నాలుగైదు మంత్రి పదవులు ఇవ్వాలి!

తెలంగాణ మంత్రివర్గంలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్న తన డిమాండ్‌ను మహేశ్ కుమార్ గౌడ్ మరోసారి పునరుద్ఘాటించారు. కేబినెట్‌లో బీసీ వర్గానికి చెందిన నాయకులకు నాలుగు నుంచి ఐదు మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో బీసీలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన పరిణామంపై తాను బాధపడ్డానని కూడా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. అయితే ఈ నిర్ణయం క్రమశిక్షణకు సంబంధించిన అంశాల నేపథ్యంలో ఏఐసీసీ తీసుకున్నదని సమర్థించారు. వ్యక్తిగతంగా బాధ ఉన్నప్పటికీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందేనన్న సంకేతాన్ని ఇచ్చారు.

రేవంత్ రెడ్డితో విభేదాలు లేవు.. మరి భవిష్యత్తు వ్యూహం ఏమిటి?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని, ఇద్దరి మధ్య మంచి సమన్వయం ఉందని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రస్తుతానికి రేవంత్ రెడ్డి నాయకత్వానికి తన మద్దతు కొనసాగుతుందని వెల్లడించారు. అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ప్రకటించడం, భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి అంశాన్ని ప్రస్తావించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.మహేశ్ కుమార్ గౌడ్ కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కావడంతో ఆయన వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. బీసీ నాయకత్వానికి భవిష్యత్తులో అవకాశం ఉంటుందని ఆయన

కేసీఆర్ జాతీయ రాజకీయం - మళ్లీ అదే తప్పు!?



హైదరాబాద్,తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి పరాజయానికి ప్రధాన కారణం తాము నడిపిన ఆర్భాటపు జాతీయ రాజకీయాలేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్వయంగా వందల సార్లు ఒప్పుకున్నారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చడం వల్లే తెలంగాణ ఆత్మకు, ప్రజల మనోభావాలకు పార్టీ దూరమైందని మీడియా ముఖంగా ఎన్నోమార్లు విశ్లేషించారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో పాత జాతీయ నినాదాలను పక్కనపెట్టి, మళ్లీ పక్కా తెలంగాణ సెంటిమెంట్‌ను తెరపైకి తెచ్చి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆ ఎన్నికల్లో సైతం ఒక్క లోక్‌సభ స్థానం కూడా దక్కకపోవడంతో ప్రజలు బీఆర్ఎస్ వైఖరిని ఎంత తీవ్రంగా తిరస్కరించారో తేలిపోయింది.

జాతీయ రాజకీయాల్లోకి కేసీఆర్

హైదరాబాద్‌లో జరిగిన పార్టీ అంబర్ పేట సమావేశంలో కేటీఆర్ .. మాజీ సీఎం కేసీఆర్ త్వరలోనే జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని, కాంగ్రెస్, బీజేపీయేతర కూటమిని నడిపిస్తారని చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతంలో చేసిన మహా తప్పిదం వల్ల అధికారం పోయిందని స్వయంగా అంగీకరించిన నాయకుడే.. ఇప్పుడు అదే తప్పును మరింత బాహాటంగా సమర్థిస్తూ మాట్లాడటం ఆయన రాజకీయ పరిపక్వత లోపానికే అద్దం పడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారం కోల్పోయి, అస్తిత్వ సంక్షోభం వెంటాడుతున్న తరుణంలో.. తెలంగాణ గడ్డపై పార్టీని నిలబెట్టుకోవాల్సింది పోయి, మళ్లీ ఢిల్లీ చక్రం తిప్పుతామంటూ ప్రకటనలు చేయడం తప్పు దిద్దుకోలేదనడానికి సాక్ష్యంగా కనిపిస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

కేసీఆర్.. తెలంగాణ ప్రజలకు అంకితం

అసెంబ్లీ ఎన్నికల నాటికి కేసీఆర్ కేవలం తెలంగాణకే పరిమితమైన నాయకుడిగా ఉండి, ఇక్కడి రైతాంగం, నిరుద్యోగులు, ప్రజా సమస్యలపై పూర్తి దృష్టి సారించి ఉంటే బీఆర్ఎస్ అంత ఘోరంగా ఓడిపోయేది కాదన్నది బహిరంగ రహస్యం. ప్రజలు ఆయనను తెలంగాణ బిడ్డ గా ఆదరించారే తప్ప, మహారాష్ట్ర, ఢిల్లీల్లో పర్యటించే జాతీయ నేతగా కాదన్న వాస్తవాన్ని బీఆర్ఎస్ అగ్రద్వయం గుర్తించలేకపోయింది. ప్రజలు ఇచ్చిన ఇంతటి భారీ గుణపాఠం తర్వాత కూడా మళ్లీ అదే జాతీయ రాజకీయం అనే నినాదాన్ని నెత్తికెత్తుకోవడం వల్ల బీఆర్ఎస్‌కు ఎటువంటి లాభమూ జరగకపోగా, తెలంగాణ ప్రజల్లో ఆ పార్టీపై ఉన్న కొద్దిపాటి సానుభూతి కూడా గల్లంతయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు.

ముందు రాష్ట్ర ప్రజలను ఆకట్టుకోవాలి!

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాల్సిన బాధ్యత ఉన్న సమయంలో.. క్షేత్రస్థాయి పోరాటాలను గాలికొదిలి మళ్లీ ఇతర రాష్ట్రాల పొత్తులు, జాతీయ ఫ్రంట్‌ల గురించి మాట్లాడటం రాజకీయంగా భారీ మైనస్‌గా మారక తప్పదు. బీజేపీ, కాంగ్రెస్‌లు ఇప్పటికే తెలంగాణను తమ ప్రధాన ప్రయోగశాలగా మార్చుకుని పావులు కదుపుతుంటే.. బీఆర్ఎస్ మాత్రం ఇంకా భ్రమల్లోనే విహరిస్తోందన్న సంకేతాలు ప్రజల్లోకి వెళ్తున్నాయి. తాము చేసిన తప్పిదాన్ని గుర్తించి సరిదిద్దుకోవడానికి బదులుగా, పదే పదే అదే గోతిలో పడతామంటూ కేటీఆర్ చేస్తున్న ఈ జాతీయ ప్రకటనలు మిస్ ఫైర్ అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

రూ.15 బియ్యం.. రూ.100కు అమ్మకం.. రేషన్ బియ్యం రీసైక్లింగ్ దందా బట్టబయలు !



రంగారెడ్డి, జిల్లాలోని శివారు ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లులు రేషన్బియ్యం రీసైక్లింగ్కు అడ్డాగా మారాయి. మార్కెట్లో సన్నబియ్యం ధరలు విపరీతంగా పెరగటంతో మిల్లర్లు తక్కువ ధరకు రేషన్ బి య్యాన్ని కొని తమ మిల్లుల్లో రీసైక్లింగ్ చేసి హైద రాబాద్ నగరానికి ఎగుమతి చేస్తున్నారు.మంగ ల్పల్లి, పటేల్గూడ, బొంగుళూరు, శేరిగూడ, తుక్కుగూడ, మహేశ్వరం, ఆమనగల్లు, ఉప్పరి గూడ, పోచారం, ఎలిమినేడు, శంషాబాద్, కోహెడ, యాచారం, మంచాల, మొయినాబాద్,చేవెళ్ల వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రైస్ మిల్లులు న్నాయి. మిల్లుల నిర్వాహకులు గ్రామాల వారీగా తమ ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని కిలోకు రూ.15-రూ.20 వరకు కొను గోలు చేసి.. వాటిని మిల్లుల్లో రీసైక్లింగ్ చేసి మార్కె ట్లో కిలో వంద రూపాయల చొప్పున విక్రయిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు. ఈ దందా కొంతకాలంగా శివారు రైస్ మిల్లులో యథేచ్ఛగా సాగుతున్నది.రేషన్ బియ్యం దందాపై గత మూడు నెలల్లో జిల్లాలో 120 వరకు కేసులు నమోదయ్యా యి. మరోవైపు ఎల్నినో ప్రభావంతో వరి దిగుబడి కూడా గణనీయంగా తగ్గిపోతున్న నేపథ్యంలో మిల్లర్లు పెద్ద ఎత్తున సివిల్సప్లయ్ బియ్యాన్ని కొని రీసైక్లింగ్ చేసి పలు గోదాముల్లో నిల్వ చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ దందాపై సివిల్ సప్లయ్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖల అధికారులు దృష్టి సారించకపోవ టంపై పలు విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. మరోవైపు శివారు ప్రాంతా ల్లోని రైస్ మిల్లర్లు సివిల్సప్లయ్ బియ్యంపై కోట్ల రూపాయల క్రయవిక్రయాలు జరుపుతున్నట్టు ఆరో పణలున్నాయి. తాజాగా, ఇబ్రహీంపట్నం మండ లంలోని మంగలపల్లిలోని న్యూబన్సల్ రైస్ మిల్లులో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొని రీసై క్లింగ్ చేసి 101 బస్తాల్లో ఉన్న 396 క్వింటాళ్ల బియ్యాన్ని సివిల్సప్లయ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీ సులు స్వాధీనం చేసుకోవటంతో సివిల్సప్లయ్ బియ్యం దందా గుట్టురట్టయ్యింది.

జిల్లాకు ప్రతినెలా 15 వేల మెట్రిక్ టన్నులు..

ప్రభుత్వం ప్రతినెలా జిల్లాకు పీడీఎస్ ద్వారా 15 వేల మెట్రిక్ టన్నుల సన్నబి య్యాన్ని కేటా యిస్తున్నది. ఆ బియ్యాన్ని 6.75 లక్షల రేషన్కార్డులు కలిగిన లబ్ధిదా రులు పొందుతున్నారు. ఈ బియ్యాన్ని నిరు పేదలు సద్వినియోగం చేసుకుంటున్నా ఎక్కు వమంది బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారు. కొందరు రైసిమిల్లుల నిర్వాహకులు ఏజెం ట్లను నియమించి గ్రామాల వారీగా ఆ బియ్యాన్ని కిలోకు రూ.15 నుంచి రూ.20 వరకు చెల్లించి కొనుగోలు చేయిస్తున్నారు. బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసిన అనంతరం రూ.100కు కిలో చొప్పున విక్రయిస్తున్నారు. ఆటోల ద్వారా ఇంటింటికీ తిరిగి ఆ బియ్యాన్ని సేకరించి రైసిమిల్లర్లకు విక్రయిస్తు న్నారు. దీంతో ప్రభుత్వం పీడీఎస్ బియ్యం రైస్ మిల్లర్లకు వరంగా మారింది.

ఎల్‌నినోపై ఫైట్... రేవంత్ సర్కార్‌కు నిధుల సమస్య



హైదరాబాద్,తెలంగాణలో ఎల్ నినో ప్రభావం కారణంగా సంభవించే తీవ్ర ప్రతికూల పరిస్థితులు, కరువు కాటకాలను తట్టుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు వ్యూహాలకు పదును పెడుతోంది. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ రంగానికి జరిగే తీవ్ర నష్టం, తాగునీరు-సాగునీటి ఎద్దడి , గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదాన్ని గుర్తించిన సర్కార్.. తక్షణ సహాయక చర్యల కోసం సుమారు రూ. 10,000 కోట్లతో సమగ్ర ఉపశమన ప్రణాళికను సిద్ధం చేసింది. అయితే, ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్రానికి నిర్దేశించిన అప్పుల పరిమితి దాదాపుగా పూర్తవ్వడంతో, ఈ అదనపు నిధుల సమీకరణ ప్రభుత్వానికి సవాలుగా మారింది.ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు నిధుల కొరత లేకుండా చూసేందుకు తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అత్యవసర లేఖ రాసింది. ఎల్ నినో వల్ల తలెత్తే కరువు పరిస్థితులు, పంట నష్టాలు , తాగునీటి ఎద్దడిని నివారించడానికి చేసే అత్యవసర ఖర్చులను సాధారణ బడ్జెట్ అప్పుల పరిమితి నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను, ఎఫ్ఆర్బీఎమ్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని, ప్రత్యేక మినహాయింపు కింద రూ. 10 వేల కోట్ల అదనపు అప్పులు తీసుకునేందుకు అనుమతించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను కోరింది.ప్రస్తుతం ఉన్న అప్పుల పరిమితి తీరిపోవడంతో, ఈ అదనపు రుణాలు లభిస్తేనే బాధితులకు సమర్థవంతంగా సహాయక చర్యలు అందించే వెసులుబాటు ఏర్పడుతుంది. వ్యవసాయ రుణాల ఊరట, రైతులకు నష్టపరిహారం, ఉపాధి హామీ పథక విస్తరణ,సాగు నీటి యాజమాన్యం, పశుగ్రాసం సరఫరా వంటి ముందస్తు చర్యలకు ఈ నిధులను వెచ్చించాల్సి ఉందని లేఖలో సమగ్రంగా వివరించింది. కేంద్రం సానుకూలంగా స్పందించి రుణ పరిమితిని పెంచకపోతే, రాష్ట్ర బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు మందగించే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.మరోవైపు, వాతావరణ మార్పుల వంటి అనివార్య విపత్తుల సమయంలో కేంద్రం నిబంధనలను సడలించి రాష్ట్రాలకు తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎల్ నినో రూపంలో రాబోయే ముప్పును ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం చేసిన ఈ అభ్యర్థనపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది.కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంటేనే తెలంగాణలో వర్షాభావ పరిస్థితుల నుంచి రైతాంగాన్ని, సామాన్య ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఉపశమన చర్యలు చేపట్టడానికి మార్గం సుగమమవుతుంది.

తనపై స్మార్ట్ గ్లాసెస్ తో స్టింగ్ ఆపరేషన్.. బాంబు పేల్చిన కర్ణాటక సీఎం డీకే!



బెంగళూర్ :కర్ణాటక రాజకీయాల్లో 'స్టింగ్ ఆపరేషన్' కాకరేపుతోంది. తాజాగా డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చేసిన సంచలన ఆరోపణలతో ఈ వివాదం ఒక కొత్త మలుపు తిరిగింది. రాజకీయనాయకులు, ప్రభుత్వాధికారులను లక్ష్యంగా చేసుకుని రహస్యంగా దృశ్యాలను బంధించేందుకు 'మెటా స్మార్ట్ గ్లాసెస్' వంటి అత్యాధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తున్నారని డీకే ఆరోపించడంతో కన్నడ రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది.

స్మార్ట్ గ్లాసెస్ ట్విస్ట్.. కాంగ్రెస్ నేతలే లక్ష్యమా?

డీకే శివకుమార్ వెల్లడించిన కథనం ప్రకారం.. ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త అధికారుల ద్వారా అపాయింట్‌మెంట్ తీసుకుని ఆయనను కలిశారు. ప్రారంభంలో వ్యాపార, పెట్టుబడుల అంశాలపై మాట్లాడిన ఆ వ్యక్తి.. ఆ తర్వాత మెల్లగా బూత్ స్థాయి వ్యూహాలు, అంతర్గత రాజకీయాలపై చర్చకు తెరలేపారు. ఆ సమయంలో సదరు వ్యక్తి ధరించిన 'మెటా స్మార్ట్ గ్లాసెస్' ఇందులో కెమెరా ఫీచర్ ఉన్న కళ్లద్దాలు డీకేకు అనుమానం కలిగించాయి.ఈ వ్యవహారంలో మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. సదరు పారిశ్రామికవేత్త తనతో పాటు కేరళ కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు వీడీ సతీశన్‌ను కలిసినప్పుడు మాత్రమే ఈ స్మార్ట్ గ్లాసెస్ ధరించారని డీకే పేర్కొన్నారు. కానీ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, దేవేంద్ర ఫడ్నవీస్ లేదా కేంద్ర మంత్రులను కలిసినప్పుడు మాత్రం వాటిని వాడలేదని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ నాయకులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఈ రహస్య చిత్రీకరణ ప్రయత్నాలు జరుగుతున్నాయా అనే కోణంలో డీకే అనుమానాలు వ్యక్తం చేశారు. తన వద్ద దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నాయని.. తగిన సమయంలో ఆధారాలను బయటపెడతానని స్పష్టం చేశారు.

కేబినెట్ హెచ్చరికలు.. సిద్ధరామయ్య వీడియోల కలకలం

ఈ పరిణామాలకు ముందే సిద్ధరామయ్యకు సంబంధించిన కొన్ని పాత వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఆ వీడియోల ప్రసారాన్ని నిలిపివేస్తూ బెంగళూరు కోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో డీకే శివకుమార్ సహచర మంత్రులను తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం. మంత్రులు, వారి వ్యక్తిగత సహాయకులు అప్రమత్తంగా ఉండాలని, ఫోన్ సంభాషణలు, రహస్య సమావేశాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.మరోవైపు అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం కార్యాలయాన్ని ఇరకాటంలో పెట్టేందుకు కొన్ని ప్రైవేటు ఏజెన్సీలు నిధులు సమకూర్చి స్టింగ్ ఆపరేషన్లకు కుట్ర పన్నుతున్నాయని ఎమ్మెల్యే రవికుమార్ గణిగ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, సీక్రెట్ రికార్డింగులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సరికొత్త సవాలుగా మారింది. డీకే శివకుమార్ ఆరోపణల్లోని నిజానిజాలు, పోలీసుల దర్యాప్తు నివేదికలు బయటకు వస్తే తప్ప ఈ 'స్మార్ట్ గ్లాసెస్' రహస్యం పూర్తిస్థాయిలో వీడేలా లేదు.